నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం నవంబర్ 7 2025
suryachitramagazine@gmail.com






# పాత సినిమాలు.. కొత్త కలెక్షన్లు



# పాత సినిమాలు.. కొత్త కలెక్షన్లు

**సినీ ఇండస్ట్రీలో ప్రస్తుతం రీరిలీజ్‌ల హవా కొనసాగుతోంది. అందుకే సినీ నిర్మాతలు పలు చిత్రాలను రీరిలీజ్ చేసి మంచి కలెక్షన్లు సాధిస్తున్నారు. అలాగే ఎగ్జిబిటర్లు, సినిమా రైట్స్ కలిగి ఉన్నవారు కూడా మంచి లాభాలను అర్జిస్తున్నారు. ఈ క్రమంలో రీరిలీజ్ సినిమాల ట్రెండ్‌పై పరిశ్రమ వర్గాలు స్పందించాయి. ప్రస్తుతం తెలుగు ఇండస్ట్రీలోనే కాదు దేశవ్యాప్తంగా రీరిలీజ్‌ల ట్రెండ్ నడుస్తోంది. ఒకప్పుడు ప్రేక్షకులు అంతగా ఆదరించని సినిమాలు కూడా, రిరిలీజ్‌లో అద్భుతమైన కలెక్షన్లతో అదరగొడుతున్నాయి. తమ అభిమాన హీరో సినిమాలు చూసేందుకు ప్రేక్షకులు సైతం క్యూ కడుతున్నారు. ఈ రీరిలీజ్‌ల ట్రెండే ఎగ్జిబిటర్లు, నిర్మాతలకు బూస్ట్‌ను ఇస్తోంది.**

### బాలీవుడ్‌లో రీరిలీజ్‌ల మేనియా!

బాలీవుడ్ క్రైమ్ కామెడీ మూవీ 'గ్యాంగ్స్ ఆఫ్ వాసేపుర్' 2012లో విడుదలైంది. ఈ సినిమాను ప్రేక్షకులు అప్పట్లో థియేటర్‌లో ఆదరించలేదు. అలాగే 2018లో విడుదలైన 'లైలా మజ్ను' కూడా పరాభవం మూటకట్టుకుంది. 'రాక్‌స్టార్' వంటి సినిమాలు ప్రేక్షకులకు నచ్చలేదు. అయితే ఈ సినిమాలు ఇటీవల రీరిలీజ్ అయ్యి మంచి కలెక్షన్లను సాధించాయి. మొదటి రిలీజైనప్పుడు కలెక్షన్ల లేక డీలా పడ్డ ఈ సినిమాలు ఇప్పుడు ఈ రీరిలీజ్‌లో అదరగొట్టాయి. "ఈ సినిమాలను చూడటానికి ఇష్టపడే వారు, విడుదల సమయంలో చూడలేనివారు రిరిలీజ్ సమయంలో థియేటర్లకు వస్తున్నారు. పెద్ద స్క్రీన్ మీద తమ అభిమాన హీరోని చూసుకుంటున్నారు. ఇదే హాల్స్ నిండ అప్పుడు థియేటర్లలో అంతగా ఆడలేదు. ప్రస్తుతం రీరిలీజ్‌లో అదరగొట్టాయి. లైలా మజ్ను సినిమా రీరిలీజ్‌లో దేశం మొత్తం మీద 40శాతం ఆక్యుపెన్సీ నమోదు చేసింది. ముంబయిలో అయితే ఏకంగా 80 శాతం ఆక్యుపెన్సీ అయ్యింది." అని ట్రేడ్ అనలిస్ట్ అతుల్ మోహన్ తాజాగా ఓ ప్రముఖ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు.

### రీరిలీడ్ సినిమాల ట్రెండ్

రీరిలీజ్ చిత్రాలకు సాధారణంగా మంచి స్పందన వస్తోందని, ఈ ట్రెండ్ కొనసాగుతుందని ఆశిస్తున్నామని సినిమా ఓనర్స్ అండ్ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ నితిన్ దాతార్ తెలిపారు. కొత్తగా విడుదలైన సినిమాలు ప్రేక్షకులకు నచ్చకపోవడం వల్ల ఎప్పుడూ భారీ లాభాలను అర్జించవని మూవీమాక్స్ సినిమాస్ సీఈఓ ఆశిష్ కనకియా తెలిపారు. అయితే అవి ప్రేక్షకులను థియేటర్లకు రప్పిస్తాయని చెప్పుకొచ్చారు. రీరిలీజ్ మూవీస్‌కు ఆక్యుపెన్సీ దాదాపు 30 శాతం ఉంటుందని వెల్లడించారు.

### వ్యాపారంలో పెరుగుదల

మరోవైపు, సినిమాల రీరిలీజ్‌ల కారణంగా తమ వ్యాపారంలో స్వల్ప పెరుగుదల కనిపించిందని జయపురకు చెందిన సీనియర్ డిస్ట్రిబ్యూటర్, ఎగ్జిబిటర్ రాజ్ బన్సల్ పేర్కొన్నారు. "అయితే బాలీవుడ్‌కు రిరిలీజ్‌ల ట్రెండ్ కొత్తేమీ కాదు. 70, 80, 90వ దశకంలో 'మదర్ ఇండియా', 'మొఘల్ ఈ-ఆజం', 'షోలే', 'అంఖేన్' వంటి రిరిలీజ్ అయ్యాయి. అప్పట్లో ప్రస్తుతరోజుల కంటే కనీసం 20- 25 శాతం వ్యాపారం ఎక్కువ అయ్యేది. ఇప్పుడు మల్టీప్లెక్స్‌లకు పాత చిత్రాలను విడుదల చేయడం తప్ప మరో మార్గం లేదు. వ్యాపారం అంత గొప్పగా ఏమీ లేదు. అలా అని సినిమా హౌస్‌లు ఖాళీగా లేవు. ఎందుకంటే సిబ్బంది, విద్యుత్ ఛార్జీలు వంటి థియేటర్ యజమాన్లు భరించాల్సి ఉంటుంది. ప్రేక్షకులు సినిమా చూడడానికి థియేటర్‌కు వచ్చినప్పుడు టికెట్ ధర, పాప్‌కార్న్, వాహనాల పార్కింగ్ ద్వారా కొంత డబ్బు సంపాదిస్తాము." అని బన్సల్ వ్యాఖ్యానించారు.

### 'ప్రతి సినిమా హిట్ కాదు'

ఇటీవల కాలంలో థియేటర్లలో కొత్త సినిమాలు అప్పుడప్పుడు రిలీజ్ అవుతున్నాయని ట్రేడ్ అనలిస్ట్ తరణ్ ఆదర్శ్ తెలిపారు. అందుకే రిరిలీజ్ సినిమాలు విడుదలై వెండితెరపై చూస్తే ఆ మజానే వేరు' అనే ఫీలింగ్ పాత సినిమాలను మళ్లీ కొత్తగా మార్చేలా చేస్తోంది. ఇదొక టైమ్ ట్రావెల్‌లాంటిదని పలువురు సినీ అభిమానులు అభివర్ణిస్తున్నారు. తమ అభిమాన హీరో కొత్త సినిమా రావటం ఆలస్యమైనప్పుడూ ఈ రీ రిలీజ్ సినిమాలు ఊరటనిస్తున్నాయి. కష్టకాలంలో థియేటర్లను కాపాడేందుకూ ఈ విధానం ఉపయోగపడుతుందనేది ఇంకొందరి అబిప్రాయం. ఇక్కడే కాదు అమెరికా, ఆస్ట్రేలియా, సింగపూర్, కెనడాలోని తెలుగు ప్రేక్షకులు దీన్ని ఆస్వాదిస్తున్నారు.

### ఎందుకు.. ఎలా

బ్లాక్ అండ్ వైట్‌లో రూపొందిన 'మాయా బజార్'లాంటి క్లాసిక్స్ రంగులద్దుకొని, ఇప్పటి ప్రేక్షకులనూ మెప్పించిన సంగతి తెలిసిందే. అలానే ఇప్పుడు అధునాతన సాంకేతికత '4కే'తో 'రీళ్ల'లో రూపొందిన చిత్రాలను డిజిటల్‌కి మారుస్తున్నారు. దీనికి 'పోకిరి' నాంది పలికింది. 16 ఏళ్ల క్రితం విడుదలైన ఈ ట్రెండ్ సెట్టర్ ఫిల్మ్‌ని రీ మాస్టర్ చేసి, యూఎస్‌లో రీ రిలీజ్‌ను ప్రకటించగా క్షణాల్లోనే ప్రీ బుకింగ్ టికెట్లు అమ్ముడుపోయాయి. స్పందన బాగుండటంతో ఆ విధానాన్ని ఇండియాలో ప్రారంభించారు. మహేశ్‌బాబు హీరోగా నటించిన ఈ సినిమా ఆయన పుట్టిన సందర్భంగా ఈ ఏడాది ఆగస్టు 9న రిలీజై, మరోసారి సత్తా చాటింది. పవన్ కల్యాణ్ కథానాయకుడిగా తెరకెక్కిన 'జల్సా' ఆయన పుట్టిన రోజును పురస్కరించుకుని ఈ ఏడాది సెప్టెంబరు 1న రీ రిలీజ్ చేశారు. 20 ఏళ్ల కిత్రం హిట్ అందుకున్న బాలకృష్ణ

డానికి, అలాగే ఎగ్జిబిటర్లకు డబ్బులు తెచ్చిపెడుతోంది. సినిమాపై రైట్స్‌ను కలిగి ఉన్నవారికి కూడా డబ్బు అందుతోంది. 'లైలా మజ్ను', 'రాక్‌స్టార్' వంటి సినిమాలు రిలీజ్ ఎగ్జిబిటర్లు నష్టాల్లో కూరుకుపోతున్నారని చెప్పారు. అలాంటివారికి రీరిలీజ్ సినిమాలు ఆదుకుంటాయని అభిప్రాయపడ్డారు. మరోవైపు, రీరిలీజ్ అయిన సినిమాలు లాభాలను పొందుతున్నాయని చెప్పుకొచ్చారు. అయితే రీరిలీజ్ అయిన ప్రతి సినిమా మంచి కలెక్షన్లు రాబట్టట్లేదని అన్నారు. మరోవైపు, "రాక్‌స్టార్ సినిమాను ఇంతకు ముందు థియేటర్‌లో విడుదలైనప్పుడు చూడలేకపోయాను. అందుకే రిరిలీజ్‌లో పెద్ద స్క్రీన్ పై చూశాను. నాకు ఆ సినిమా పాటలు బాగా నచ్చాయి." అని ప్రేక్షకురాలు బినిత చెప్పుకొచ్చారు.












### పాత హిట్ సినిమాలు కొత్తగా

గతంలో సూపర్ హిట్ అయిన సినిమాలు బాక్సాఫీసు వద్ద మళ్లీ సందడి చేస్తున్నాయి. 'రీళ్ల'లో సందడి చేసిన చిత్రాలు ఇప్పుడు '4కే' (4k) టెక్నాలజీతో కొత్త అనుభూతి పంచుతున్నాయి. ఈతరం సినీ ప్రియులను నాటి తరంలోకి తీసుకెళ్తున్నాయి.

నాటి హిట్ చిత్రాలు సృష్టించిన ప్రభంజనం గురించి విని, ఆ అనుభూతి పొందాలనే నేటి యువత ఆసక్తే 'రీ రిలీజ్'కు కారణంగా నిలుస్తోంది. ఏదైనా సినిమాని టీవీలోనో, ఓటీటీలోనో చూసి 'అరే.. ఈ చిత్రం ఇంత బాగుంది. నా బాల్యంలో విడుదలవటంతో నేను దీన్ని థియేటర్లలో చూడలేకపోయా. 'చెన్నకేశవ రెడ్డి' సైతం ఇటీవల మళ్లీ విడుదలై, పండగ వాతావరణాన్ని తీసుకొచ్చింది.

ప్రభాస్ 'బిల్లా', చిరంజీవి 'ఇంద్ర', 'జగదేక వీరుడు అతిలోక సుందరి', మహేశ్‌బాబు 'అతడు', 'ఖలేజా', ఎన్టీఆర్ 'ఆది' తదితర చిత్రాలు మరోసారి ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నాయి. కృష్ణ హీరోగా రూపొంది, కనీవినీ ఎరగని విజయం సాధించిన 'అల్లూరి సీతారామరాజు'(1974)), 'సింహాసనం' (1986) చిత్రాలనూ మరోసారి తెరపైకి తీసుకురానున్నారని తెలుస్తోంది. వీటికి లభించే ప్రేక్షకాదరణను బట్టి మరిన్ని సినిమాలను రీ రిలీజ్ చేయనున్నారు.

### మరి వసూళ్లు

అభిమానుల ఆనందం కోసం పాత సినిమాలకు మెరుగులుదిద్ది తీసుకొస్తున్నారు. బాగుంది.. మరి వసూళ్ల సంగతేంటి? అనేది చాలామంది సందేహం. రీమాస్టరింగ్ చేసేందుకు ఒక్కో సినిమాకు సుమారు రూ. 8 లక్షలు ఖర్చవుతుందట. ఆ మూవీ రిలీజై కోట్ల రూపాయాలు వసూలు చేస్తుంది. ఒక్క రోజులో 320 'షో'ల్లో ప్రదర్శితమైన 'పోకిరి' సుమారు రూ.1.75 కోట్లు, 500పైగా షోల్లో (రెండు రోజుల్లో) ప్రదర్శితమైన 'జల్సా' రూ. 3.25 కోట్ల కలెక్షన్లు రాబట్టాయని సినీ

3వ పేజీలో...

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం చిత్ర
శుక్రవారం నవంబర్ 7 2025


2వపేజీ తరువాయి...

వర్గాల సమాచారం.

ఈ మొత్తాన్ని ఆయా హీరోల అభి మాన సంఘాలు ఛారిటీలకు అందించి, సేవా హృద యాన్ని చాటుతున్నాయి. ఆణిముత్యాల్లాంటి సిసిమాలను భావి తరాలకు అందించాలనే ఉద్దేశంతో ప్రముఖ నిర్మాణ, డిస్ట్రిబ్యూషన్ సంస్థలు, థియేటర్ యాజమా న్యాలు రీ రిలీజ్‌పై మొగ్గు చూపుతున్నాయి.

**రీ మాస్టరింగ్ అంటే?**

గతంలో సినిమాలను 'రీళ్ల' ద్వారా చిత్రీకరించేవారనే సం గతి తెలిసిందే. వాటిని ప్రస్తుత థియేటర్లలో ప్రదర్శించ టం కష్టం. అందుకే ఇప్పటి సాంకేతికతకు తగ్గట్టు మార్చాలి. ఈ పద్ధతిలో రీల్‌కు సంబంధించిన ప్రతి ఫ్రేమ్ ను స్కాన్ చేసి 4%ని% విజువల్స్‌లోకి తీసుకొస్తారు. ఆడియో క్వాలిటీనీ పెంచుతారు. కొన్ని సినిమాల రీళ్లు అరిగిపోయి, చిగిరిపోవటంతో ఒరిజినల్ ఫార్మాట్‌లో చూసినా స్పష్టంగా కనిపించవు. తెరకు అటూఇటూ, కిందా పైనా రకరకాల రంగులు డిస్‌ప్లే అవుతుంటాయి. అలాంటి వాటిని అద్భుతంగా



మలచాలంటే 8%ని% టెక్నాలజీని వినియోగించాలి. 4%ని%తో పోలిస్తే దానికి ఖర్చు రెండింతలవుతుంది. ఆయా సినిమాల రీళ్ల పనితీరుని బట్టి రీ మాస్టరింగ్ సమయం రెండు నెలల నుంచి ఆరు నెలల వరకు ఉంటుంది. ఇందులో స్కానింగ్, గ్రేడింగ్, రీస్టోరేషన్.. అనే మూడు పద్ధతులుంటాయి.

**ట్రెండ్ సీనియర్ దర్శకులకి హెల్ప్ అవుతుందా**

రీ రిలీజ్ సినిమాలకు హీరోలకు ఎంతవరకు హెల్ప్ అవుతున్నాయో తెలియదు కానీ.. సీనియర్ దర్శకులకు మాత్రం బాగానే వర్కవుట్ అవుతున్నాయి. ఆల్‌మోస్ట్ అందరూ మరిచిపోతున్న టైమ్‌లో.. వాళ్ల పాత సినిమాలని రీ రిలీజ్ చేస్తూ.. ఈ జనరేషన్ ఆడియన్స్‌ను పలకరిస్తున్నారు నాటి దర్శకులు. మరి రీ రిలీజ్‌లతో ట్రెండ్ అవుతున్న ఆ దర్శకులెవరో తెలుసా..?

బి గోపాల్, కృష్ణవంశీ, గుణశేఖర్.. వీళ్ళంతా ఒకప్పుడు ఇండస్ట్రీని ఏలేసిన దర్శకులు. వాళ్ల నుంచి సినిమా వస్తుందంటే చాలు.. అదో బ్రాండ్. అలాంటి దర్శకులు ఇప్పుడు కనిపించట్లేదు.

జనరేషన్ గ్యాపో ఏమో కానీ ఈ తరం ఆడియన్స్‌ను అర్థం చేసుకోవడంలో ఫెయిల్ అవుతున్నారు ఈ సీనియర్స్ అంతా. కానీ వాళ్ళకు రీ రిలీజ్‌లే ఊరటనిస్తున్నాయిప్పుడు. ఈ విషయం గురించి ఇప్పుడు చూద్దాం..

కృష్ణవంశీ గురించి ఈ జనరేషన్ ఆడియన్స్‌కు పరిచయం లేదు. కానీ ఒకప్పుడు ఈయన్ని క్రియేటివ్ డైరెక్టర్ అని ముద్దుగా పిలుచుకునే వాళ్లు ఫ్యాన్స్. మొన్న మురారితో ట్రెండ్ అయిన వంశీ.. తాజాగా అక్టోబర్ 2న ఖడ్గం రీ రిలీజ్‌తో మరోసారి పలకరించబోతున్నారు. గతేడాది రంగమార్తాండతో ప్రశంసల దగ్గరే ఆగిన కృష్ణవంశీ.. కమర్షియల్ సినిమా కోసం వేచి చూస్తున్నారు. 2002లో విడుదలైన ఖడ్గం అప్పట్లో సంచలనం. గాంధీజయంతి కానుకగా ఈ సినిమాని రీ రిలీజ్ చేస్తున్నారు. నరసింహ నాయుడు, ఇంద్ర రీ రిలీజ్‌లతో ఈ తరానికి పరిచయ మయ్యారు బి గోపాల్. ఒక్కడుతో గుణశేఖర్, ఆదితో వినాయక్ ఆ మధ్య ట్రెండ్ అయ్యారు. రీసెంట్‌గా గబ్బర్ సింగ్‌తో హరీష్ శంకర్ పేరు మార్మోగిపోయింది. మొత్తానికి అలా సరిపెట్టుకుంటున్నారు మన సీనియర్స్.

**బాక్సాఫీస్ బ్లాస్ట్.. టాప్ 10 కలెక్షన్స్**

సినిమా థియేటర్లు మళ్లీ పాత రోజులను తలపిస్తున్నాయి. కొత్త సినిమాలకంటే పాత బ్లాక్‌బస్టర్ సినిమాల రీ-రిలీజ్‌లే బాక్సాఫీ స్‌ను షేక్ చేస్తు న్నాయి. హీరోల బర్త్‌డేలు, పండుగలు, స్పెషల్ ఈవెంట్స్‌కి పాత హిట్లు మళ్లీ తెరపైకి రావడం ఇప్పుడు కామన్ అయ్యింది. ముఖ్యం గా, ఓటీటీ ట్రెండ్ తర్వాత పలు సిని మాలు కల్ట్ ఫాలో యింగ్ సంపాదించు కుని రీ-రిలీజ్‌లో దుమ్ము రేపుతున్నాయి. ఫ్లాప్‌గా నిలిచిన సినిమాలు సైతం రెండో చాన్స్‌లో హవా చూపిస్తున్నాయి.




ఈ రీ-రిలీజ్ రేసులో ఇప్పుడు అగ్రస్థానంలో నిలిచిన సినిమా (%వీశీజఱవం%) 'తుంబాడ్'. మొదటి సారి పరిమిత వసూళ్లు సాధించినా, రీ-రిలీజ్‌లో అద్భుతమైన స్పందనతో 37.5 కోట్ల వసూళ్లు రాబట్టి టాప్ పొజిషన్‌లో నిలిచింది. సోషల్ మీడియాలో ట్రెండింగ్, హారర్ ఫ్యాన్స్ నుండి భారీ మద్దతు తుంబాడ్ రీ-రిలీజ్ సక్సెస్‌కు కారణమయ్యాయి. ఇక యూత్‌ను సర్‌ప్రైజ్ చేసిన సినిమా 'సనం తేరీ కసమ్'. ఈ రొమాంటిక్ డ్రామా మొదటి సారి పెద్దగా వసూళ్లు రాబట్టలేకపోయినా, రీసెంట్ గా రీ-రిలీజ్‌లో కేవలం 6 రోజుల్లోనే 28.3 కోట్ల వసూళ్లు సాధించి రెండో స్థానంలో నిలిచింది.

మరోవైపు, హాలీవుడ్ క్లాసిక్ మూవీ 'ఇంటర్‌స్టెల్లార్' కూడా రీ-రిలీజ్‌లో గట్టిగా దూసుకెళ్లి 18.3 కోట్ల కలెక్షన్ తో టాప్ లిస్ట్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. హాలీవుడ్ నుంచి కూడా పలు క్లాసిక్ మూవీస్ ఈ రీ-రిలీజ్ వేవ్‌లో బాక్సాఫీస్‌ను షేక్ చేస్తున్నాయి. 'టైటానిక్ 3%ణ%' 18 కోట్ల కలెక్షన్ రాబట్టగా, ఎప్పుడో విడుదలైన 'అవతార్' రీ-రిలీజ్‌లో 10 కోట్ల వసూళ్లు సాధించింది. బాలీవుడ్ నుంచి రణబీర్ కపూర్ హీరోగా వచ్చిన 'యే జవానీ హై దీవానీ' కూడా రీ-రిలీజ్‌లో 25.4 కోట్లతో టాప్ 5లో నిలిచింది. ఇక దక్షిణాది నుంచి ఈ టాప్ 10 లిస్ట్‌లో చోటు దక్కించుకున్న ఏకైక సినిమా విజయ్ నటించిన 'ఘిల్లి'. రీ-రిలీజ్‌లో 26.5 కోట్ల వసూళ్లు సాధించి నాలుగో స్థానంలో నిలిచింది.

ఇండియాలో టాప్ రీ-రిలీజ్ కలెక్షన్స్ సాధించిన సినిమాలు:

1. తుంబాడ్: ?37.5 కోట్లు
2. సనం తేరీ కసమ్: ?28.3 కోట్లు (6 రోజులు)
3. ఘిల్లి: ?26.5 కోట్లు
4. యే జవానీ హై దీవానీ: ?25.4 కోట్లు
5. ఇంటర్‌స్టెల్లార్: ?18.3 కోట్లు (6 రోజులు)
6. టైటానిక్ 3%ణ: ?%18 కోట్లు
7. షోలే 313 కోట్లు
8. లైలా మజ్ను: ?11.6 కోట్లు
9. రాక్‌స్టార్: ?11.5 కోట్లు
10. అవతార్: ?10 కోట్లు

**బాలీవుడ్‌లో రీరిలీజ్‌ల మేనియా!**

బాలీవుడ్ క్రైమ్ కామెడీ మూవీ 'గ్యాంగ్స్ ఆఫ్ వాసేపుర్' 2012లో విడుదలైంది. ఈ సినిమాను ప్రేక్షకులు అప్పట్లో థియేటర్‌లో ఆదరించలేదు. అలాగే 2018లో విడుదలైన 'లైలా మజ్ను' కూడా పరాభవం మూటకట్టుకుంది. 'రాక్ స్టార్' వంటి సినిమాలు ప్రేక్షకులకు నచ్చలేదు. అయితే ఈ సినిమాలు ఇటీవల రీరిలీజ్ అయ్యి మంచి కలెక్షన్లను సాధించాయి. మొదటి రిలీజైనప్పుడు కలెక్షన్ల లేక డీలా పడ్డ ఈ సినిమాలు ఇప్పుడు ఈ రీరిలీజ్‌లో అదరగొ ట్టాయి. "ఈ సినిమాలను చూడటానికి ఇష్టపడే వారు, విడుదల సమయంలో చూడలేనివారు రిరిలీజ్ సమ యంలో థియేటర్లకు వస్తున్నారు. పెద్ద స్క్రీన్ మీద తమ అభిమాన హీరోని చూసుకుంటున్నారు. ఇదే హాల్స్ నిండ డానికి, అలాగే ఎగ్జిబిటర్లకు డబ్బులు తెచ్చిపెడుతోంది. సినిమాపై రైట్స్‌ను కలిగి ఉన్నవారికి కూడా డబ్బు అందు తోంది. 'లైలా మజ్ను', 'రాక్‌స్టార్' వంటి సినిమాలు రిలీజ్ అప్పుడు థియేటర్లలో అంతగా ఆడలేదు. ప్రస్తుతం రీరి లీజ్‌లో అదరగొట్టాయి. లైలా మజ్ను సినిమా రీరిలీజ్‌లో దేశం మొత్తం మీద 40శాతం ఆక్యుపెన్సీ నమోదు చేసింది. ముంబయిలో అయితే ఏకంగా 80 శాతం ఆక్యు పెన్సీ అయ్యింది." అని ట్రేడ్ అనలిస్ట్ అతుల్ మోహన్ తాజాగా ఓ ప్రముఖ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు.






నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం నవంబర్ 7 2025


# ఈ వారం ఓటీటీల్లోకి 17 మూవీస్

మరోవారం వచ్చేసింది. ఈసారి థియేటర్లలోకి రష్మిక 'ద గర్ల్ ఫ్రెండ్', సుధీర్ బాబు 'జటాధర'తో పాటు 'ద గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో', 'ప్రేమిస్తున్నా' అనే తెలుగు సినిమా?లతో పాటు 'ఆర్యన్', 'ఫీనిక్స్' అనే డబ్బింగ్ చిత్రాలు రాబోతున్నాయి. వీటిలో రష్మిక మూవీ తప్పితే మిగతా వాటిపై హైప్ లేదు. ఓటీటీల్లోనూ ఈ వీకెండ్ రిలీజయ్యే వాటిలో కొన్నిమాత్రమే ఆసక్తి కలిగిస్తున్నాయి. ఓటీటీల్లో రిలీజయ్యే సినిమాల్లో 'బ్యాడ్ గర్ల్', 'బారాముల్లా', 'కిస్', 'ద ఫెంటాస్టిక్ ఫోర్', 'అర్జున్ చక్రవర్తి'.. ఉన్నంతలో కాస్త ఇంట్రెస్టింగ్‌గా అనిపిస్తున్నాయి. వీటితో పాటు కొన్ని ఇంగ్లీష్ మూవీస్, వెబ్ సిరీసులు కూడా ఉన్నాయి. ఇవి కాకుండా వీకెండ్‌లో సడన్ సర్‌ప్రైజ్ అన్నట్లు కొత్త చిత్రాలు ఏమైనా రావొచ్చు కూడా. ఇంతకీ ఏ ఓటీటీలో ఏయే మూవీస్ రానున్నాయంటే?

ఓటీటీలోకి ఈ వారం రిలీజ్ కానున్న సినిమాల్లో 8 చాలా స్పెషల్ అండ్ ఇంట్రెస్టింగ్‌గా కచ్చితంగా చూసేవిధంగా ఉన్నాయి. వీటిలో హారర్ థ్రిల్లర్ నుంచి సర్వైవల్ సిరీస్ వరకు ఓటీటీ స్ట్రీమింగ్ కానున్నాయి. నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్, జీ5 తదితర ప్లాట్‌ఫామ్స్‌లలో ఓటీటీ రిలీజ్ అయ్యే ఆ సినిమాలు ఏంటో ఇక్కడ చూద్దాం.

### ఫ్రాంకిన్‌స్టన్ ఓటీటీ

ఆస్కార్ ఐజాక్, జాకబ్ ఎలోర్డి, మియా గోత్, క్రిస్టోఫ్ వాల్ట్జ్ నటించిన సైన్స్ ఫిక్షన్ హారర్ థ్రిల్లర్ సినిమా ఫ్రాంకిన్‌స్టన్. ఈ మూవీ నవంబర్ 7 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో ఓటీటీ స్ట్రీమింగ్ కానుంది.

### బారాముల్లా ఓటీటీ

ఆర్టికల్ 370 తరువాత దర్శకుడు ఆదిత్య జంభాలే తెరకెక్కించిన సినిమా బారాముల్లా. మానవ్ కౌల్, భాషా సుంబ్లీ యాక్ట్ చేసిన హారర్ థ్రిల్లర్ బారాముల్లా నవంబర్ 7 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో ఓటీటీ రిలీజ్ కానుంది.

### ఫస్ట్ కాపీ సీజన్ 2 ఓటీటీ

క్రిస్టల్ డిసౌజా, గుల్షన్ గ్రోవర్, సాకిబ్ అయూబ్, ఆషి సింగ్, మీయాంగ్ చాంగ్, ఇనామ్ ఉల్ హక్, రజా మురాద్, నవాబ్ షా నటించిన ఫస్ట్ కాపీ సీజన్ 2 అమెజాన్ ఎమ్ఎక్స్ ప్లేయర్‌లో నవంబర్ 5 నుంచి ప్రీమియర్ కానుంది.

### మహారాణి సీజన్ 4 ఓటీటీ

హుమా ఖురేషి నటించిన హిందీ పొలిటికల్ థ్రిల్లర్ సిరీస్ మహారాణి. ఈ సిరీస్ నుంచి కొత్తగా వస్తున్న సీజన్ 4. అమిత్ సియాల్, శ్వేతా బసు ప్రసాద్, వినీత్ కుమార్, కని కుశ్రుతి, విపిన్ శర్మ, శార్దూల్ భరద్వాజ్, ప్రమోద్ పాఠక్ నటించిన ఈ సిరీస్ నవంబర్ 7 నుంచి సోనీలివ్ ఓటీటీలో ప్రసారం కానుంది.

### తోడే దూర్ తోడే పాస్ ఓటీటీ

పంకజ్ కపూర్, మోనా సింగ్, కునాల్ రాయ్‌కపూర్, ఆయేషా కడుస్కర్ యాక్ట్ చేసిన తోడే దూర్ తోడే పాస్ జీ5 ఓటీటీలో నవంబర్ 7 నుంచి డిజిటల్ స్ట్రీమింగ్ కానుంది.

### ప్లురిబస్ ఓటీటీ

రియా సీహార్న్, కరోలినా వైద్రా, కార్లోస్ మాన్యువల్ వెస్గా, మిరియం షోర్, సాంబా షుట్టే తారాగణంతో వచ్చిన ప్లురిబస్ వెబ్ సిరీస్ నవంబర్ 7 నుంచి యాపిల్ ప్లస్ టీవీ ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది. డిసెంబర్ 26 వరకు ప్రతి శుక్రవారం కొత్త ఎపిసోడ్‌ను ఓటీటీ రిలీజ్ చేయనున్నారు.

### ది హ్యాక్ ఓటీటీ

బ్రిటన్‌లో జరిగిన అతిపెద్ద మీడియా కుంభకోణాల్లో ఒకటైన ట్యాపింగ్ కాన్సెప్ట్‌తో వచ్చిన సినిమానే ది హ్యాక్. డేవిడ్ టెన్నాంట్, రాబర్ట్ కార్లైల్, రోజ్ లెస్లీ, డగ్రే స్కాట్, టోబి జోన్స్ నటించి ది హ్యాక్ నవంబర్ 7న లయన్స్ గేట్ ప్లేలో ఓటీటీ రిలీజ్ కానుంది.

### యాజ్ యూ స్టుడ్ బై నవంబర్ 7 నెట్‌ఫ్లిక్స్

జియోంగ్ సో-నీ, లీ యు-మి, జాంగ్ సియుంగ్-జో, లీ ము-సాంగ్ నటించిన కొరియన్ థ్రిల్లర్ యాజ్ యూ స్టుడ్ బై. ఈ సర్వైవల్ థ్రిల్లర్ సిరీస్ నెట్‌ఫ్లిక్స్‌లో నవంబర్ 7 నుంచి ఓటీటీ ప్రీమియర్ కానుంది.

నేషనల్ క్రష్ రష్మిక లవ్ రొమాంటిక్ ఎంటర్టైనర్ 'ది గర్ల్ ఫ్రెండ్' నుంచి తమిళ హీరో విష్ణు విశాల్ డబ్బింగ్ మూవీ 'ఆర్యన్' వరకూ లేటెస్ట్ మూవీస్ ఈ వారం థియేటర్స్‌లో సందడి చేయనున్నాయి.

### రష్మిక 'ది గర్ల్ ఫ్రెండ్'

నేషనల్ క్రష్ రష్మిక, దీక్షిత్ శెట్టి ప్రధాన పాత్రల్లో నటించిన రీసెంట్ లవ్ రొమాంటిక్ ఎంటర్టైనర్ 'ది గర్ల్ ఫ్రెండ్' ఈ నెల 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించిన ఈ మూవీలో... అను ఇమ్మాన్యుయేల్, రావు రమేష్, రోహిణి తదితరులు కీలక పాత్రలు పోషించారు. అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్టైన్మెంట్ సంస్థలు సంయుక్తంగా నిర్మించాయి. ఇప్పటివరకూ చూడని ఓ డిఫరెంట్ లవ్ స్టోరీతో డిఫరెంట్ లుక్‌లో రష్మిక ఈ సినిమాలో కనిపించనున్నారు.

### భయపెట్టే 'జటాధర'

గుప్త నిధులు... వాటికి కాపలాగా ఉండే పిశాచ బంధనాలు... డ్రీమ్స్ వెనుక ఉన్న సైన్స్ బ్యాక్ డ్రాప్‌గా తెరకెక్కిన రీసెంట్ సూపర్ నేచరల్ హారర్ థ్రిల్లర్ 'జటాధర'. సుధీర్ బాబు, బాలీవుడ్ హీరోయిన్ సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రలు పోషించిన ఈ మూవీకి వెంకట కల్యాణ్ దర్శకత్వం వహించారు. సోనాక్షికి ఇదే ఫస్ట్ తెలుగు మూవీ. యాంకర్ ఝాన్సీ, రాజీవ్ కనకాల, శుభలేఖ సుధాకర్, అవసరాల శ్రీనివాస్, రైన్ అంజలి, శిల్పా శిరోద్కర్ కీలక పాత్రలు పోషించారు. ఈ నెల 7న మూవీ తెలుగు, హిందీ భాషల్లో రిలీజ్ కానుంది.

### కామెడీ 'ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో'

'మసూద' ఫేం తిరువీర్, 'కమిటీ కుర్రాళ్లు' ఫేం టీనా శ్రావ్య జంటగా నటించిన లేటెస్ట్ లవ్ కామెడీ ఎంటర్టైనర్ 'ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో' ఈ నెల 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ మూవీకి రాహుల్ శ్రీనివాస్ దర్శకత్వం వహించగా... రోహన్ రాయ్, నరేంద్ర కీలక పాత్రలు పోషించారు. 7 పీఎం ప్రొడక్షన్స్, పప్పెట్ షో ప్రొడక్షన్స్ బ్యానర్‌పై అప్మితా రెడ్డి నిర్మించారు. ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్ ఆకట్టుకుంటున్నాయి.

### తమిళ డబ్బింగ్ 'ఆర్యన్'

కోలీవుడ్ స్టార్ విష్ణు విశాల్ ప్రధాన పాత్రలో నటించిన లేటెస్ట్ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ 'ఆర్యన్'. ప్రవీణ్ కె దర్శకత్వం వహించిన ఈ మూవీ గత వారం తమిళంలో రిలీజైంది. తెలుగు వెర్షన్ ఈ నెల 7న రిలీజ్ కానుంది. శ్రేష్ట్ మూవీస్ సుధాకర్ రెడ్డి ఈ సినిమాను తెలుగులో రిలీజ్ చేస్తున్నారు.

ఇక మలయాళ స్టార్ మోహన్ లాల్ తనయుడు, మలయాళ 'హృదయం' ఫేం ప్రణవ్ నటించిన మిస్టరీ హారర్ థ్రిల్లర్ 'డీయస్ ఈరే' ఇప్పటికే మలయాళంలో రిలీజై హిట్ టాక్ సొంతం చేసుకుంది. ఇక తెలుగులో ఈ నెల 7న రిలీజ్ కానుంది. శ్రీ స్రవంతి మూవీస్ అధినేత కిశోర్ తెలుగు వెర్షన్ రిలీజ్ చేయనున్నారు.

చైల్డ్ ఆర్టిస్ట్‌గా ఎన్నో సినిమాలు చేసిన... సాత్విక్ వర్మ హీరోగా ప్రీతి నేహ హీరోయిన్‌గా నటించిన లేటెస్ట్ లవ్ ఎంటర్టైనర్ 'ప్రేమిస్తున్నా'. భాను దర్శకత్వం వహించిన ఈ మూవీ ఈ నెల 7న ప్రేక్షకుల ముందుకు రానుంది.

### ఈ వారం ఓటీటీల్లో రిలీజయ్యే మూవీస్ (నవంబరు 03 నుంచి 09 వరకు)

#### హాట్‌స్టార్

బ్యాడ్ గర్ల్ (తెలుగు డబ్బింగ్ సినిమా) - నవంబరు 05

ద ఫెంటాస్టిక్ 4: ఫస్ట్ స్టెప్స్ (తెలుగు డబ్బింగ్ మూవీ) - నవంబరు 05

#### నెట్‌ఫ్లిక్స్

డాక్టర్ సూస్ ద స్నీచెస్ (ఇంగ్లీష్ సినిమా) - నవంబరు 03

ఇన్ వేవ్స్ అండ్ వార్ (ఇంగ్లీష్ మూవీ) - నవంబరు 03

బారాముల్లా (ఇంగ్లీష్ సినిమా) - నవంబరు 07

ఫ్రాంకెన్ స్టెయిన్ (ఇంగ్లీష్ చిత్రం) - నవంబరు 07

#### అమెజాన్ ప్రైమ్

నైన్ టూ నాట్ మీట్ టూ యూ (ఇంగ్లీష్ సిరీస్) - నవంబరు 03

మ్యాక్స్‌టన్ హాల్ (జర్మన్ సిరీస్) - నవంబరు 07

#### ఆహా

చిరంజీవ (తెలుగు చిత్రం) - నవంబరు 07

#### జీ5

కిస్ (తమిళ సినిమా) - నవంబరు 07

తోడే దూర్ తోడే పాస్ (హిందీ సిరీస్) - నవంబరు 07

#### సోనీ లివ్

మహారాణి సీజన్ 4 (హిందీ సిరీస్) - నవంబరు 07

#### ఆపిల్ ప్లస్ టీవీ

ప్లరిబస్ (ఇంగ్లీష్ సిరీస్) - నవంబరు 07

#### మనోరమ మ్యాక్స్

కరమ్ (మలయాళ సినిమా) - నవంబరు 07

#### ఎమ్ఎక్స్ ప్లేయర్

ఫస్ట్ కాపీ సీజన్ 2 (హిందీ సిరీస్) - నవంబరు 05

#### లయన్స్ గేట్ ప్లే

అర్జున్ చక్రవర్తి (తెలుగు సినిమా) - నవంబరు 07

ద హ్యాక్ సీజన్ 1 (ఇంగ్లీష్ సిరీస్) - నవంబరు 07

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం చిత్ర
శుక్రవారం నవంబర్ 7 2025






# విన్నర్‌ను డిసైడ్ చేసి గేమ్ ఆడిస్తున్న బీబీ టీం!

తెలుగు బిగ్‌బాస్‌లో ఇప్పటి వరకు మహిళలు గెలుచుకోలేదు. ఓటీటీ సీజన్ విన్నర్‌గా బిందు మాధవి ఉన్నారు. ఈసారి కచ్చితంగా లేడీ విన్నర్‌ను చూడాలని బీబీ టీం కష్టపడుతోంది. తెలుగు బిగ్‌బాస్ సీజన్ 9 మొదలై 50 రోజులు దాటింది. ఇంకా 50 రోజులు మిగిలే ఉంది. కానీ విజేత ఎవరు ఇప్పటికే క్లారిటీ వచ్చేసింది. ఈ క్లారిటీ వచ్చింది ఇప్పుడు కాదు. సీజన్ ప్రారంభమైన రెండు మూడు వారాలకే జనాలకు అర్థమైపోయింది. ముద్దమందారం సీరియల్‌లో లీడ్ రోల్ చేసిన తనూజను విన్నర్‌ను చేసేందుకే బిగ్‌బాస్ టీం శతవిధాలుగా ప్రయత్నాలు చేస్తున్నట్టు క్లారిటీ వచ్చేసింది. అటు నాగార్జున కూడా వీకెండ్‌లో ఆమెకు ఎలివేషన్స్ ఇస్తున్నారు. దీనికి తోడు ఆమె పెట్టుకున్న పీఆర్ టీం చేసేందుకు ఒకే చెప్పింది. అయితే దీన్ని బీబీ టీం, నాగార్జున మాత్రం తప్పుగా ప్రొజెక్ట్ చేశారు. కల్యాణ్ ఆర్డర్ వేశాడనే విధంగా ప్రజలు చూపించారు.

**తనూజతో ఎవరు గొడవ పెట్టుకున్న వారిదే తప్పు**

అంతకు ముందు సంజన విషయంలో కూడా ఇలాంటిదే జరిగింది. సంజన అన్నం వడ్డించుకున్నందుకు తనూజ గొడవ పెట్టుకుంది. అందులో సంజనదే తప్పు అన్నట్టు నాగార్జున చెప్పే ప్రయత్నం చేశారు. కానీ అక్కడే షోకు వచ్చిన ప్రేక్షకులు మాత్రం షాక్ ఇచ్చారు. తనూజ నోరు మంచిది కాదని అదే సమస్య అని చేసిన పని చాలా మందిని ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఆఖరి స్థానంలో ఉన్న గౌరవ్, మాధురిని కారులో తీసుకెళ్లి బయట ఉంచారు. తర్వాత ఓట్ల పరంగా ఎవరు లీస్ట్‌లో ఉన్నారో హౌస్‌లో ఉన్న వారికి చూపించారు. మాధురికి తక్కువ ఓట్లు వచ్చాయని చెప్పారు. తర్వాత తనూజను నీ దగ్గర ఉన్న సేవింగ్ పవర్ వాడతావా లేదా అని అడిగారు. జనం ఓట్లతో వెళ్లిపోయే వాళ్ల కోసం ఎవరైనా పవర్ వాడతారా? స్ట్రాటజీతో ఆడే ఎవరైనా ఈ పని చేస్తారా? అదే విషయం ఓట్ల సంగతి చెప్పకుండా అడిగి ఉంటే పరిస్థితి వేరుగా ఉండేది. భరణి ఎలిమినేషన్ అయిన

తనూజ పేరు కనిపిస్తే చాలు ఓట్లు వేస్తున్నారు. ఈ ఓటింగ్‌లో కూడా బిగ్‌బాస్ టీం హ్యాండ్ ఉన్నట్టు పుకార్లు వస్తున్నాయి. మొత్తానికి ఈ సీజన్‌లో జనాలను ఎంటర్‌టైన్ చేయడం కంటే తనూజను గెలిపించడానికి వేయాల్సిన ఎత్తులు వేస్తున్నారు.

**తనూజకు ఓట్లు వేయిస్తున్న బీబీ టీం**

తనూజకు ఎదురుగా నిలబడే వాళ్లను హౌస్‌లో ఉండనీయడం లేదు. అలాంటి వారిని ఏదో రూపంలో బయటకు పంపిస్తున్నారు. లైవ్‌లో కానీ, ఎపిసోడ్స్‌లో కానీ ఆమెను నెగటివ్ అయ్యే కంటెంట్ ప్లే చేయడం లేదు. అలాంటిది ఏమైనా ఉంటే వీకెండ్‌లో దాన్ని నాగార్జునతో కవర్ చేస్తున్నారు. ఇలా ఎక్కడ కూడా ఆమె ఓటింగ్‌కు ఇబ్బంది లేకుండా జాగ్రత్తపడుతున్నారు. తనూజ విన్నర్ మెటీరియల్ కాదని అందరికీ తెలిసినప్పటికీ ఆమెను బలవంతంగా రుద్దుతున్నారు. ఆమె కంటే బాగా ఆడే వాళ్లు ఉన్నప్పటికీ ఏదో మార్గంలో వారిపై నెగటివిటీని పెంచుతున్నారు. ఇప్పటి వరకు తనూజ గొప్పగా ఆడిన టాస్క్ లేనేలేదు. చేసే ప్రతి పనిలో అసహనంగా ఉంటోంది. ఇచ్చిన ఏ పని కూడా పూర్తిగా ఆనందంగా చేసినది లేదు. ప్రతి పనిలో వివాదాలు పెట్టుకుంటోంది. అలాంటి వివాదాల్లో ఆమెదే తప్పు ఉన్నప్పటికీ బీబీ టీం మాత్రం ఆమెపై ఈగ వాలనీయకుండా చూసుకుంటున్నారు.

**తనూజకు నెగిటివ్ రాకుండా జాగ్రత్త**

ఇప్పటి వరకు తనూజతో కల్యాణ్ క్లోజ్‌గా ఉన్నాడు. అయితే శ్రీజ ఇంట్లోకి వచ్చిన తర్వాత తన స్ట్రాటజీ మార్చుకున్నాడు. ఆమెతో పోటీకి సిద్ధమయ్యాడు. కానీ ఇది బీబీ టీంకు నచ్చడం లేదు. అందుకే ఇప్పుడు కల్యాణ్‌ను నెగిటివ్ చేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. అందుకే మొన్న కూర కోసం జరిగిన డిస్కషన్‌లో కల్యాణ్ తప్పులేకపోయినా నాగార్జున చీవాట్లు పెట్టారు. కల్యాణ్ చపాతీకి బెండకాయ కర్రీ బాగోదని బంగాళదుంప కర్రీ చేయించాలని చెబితే గొడవ పెట్టుకుంది. ఆర్డర్ వేయొద్దని చీదరించుకుంది. దీన్ని అక్కడే ఉన్న కెప్టెన్, కుక్ అందరూ సమర్థించారు. తర్వాత ఆమె కూడా బంగాళదుంప కర్రీ చెప్పారు. దీంతో ఏం చెప్పాలో అర్థం కాక నాగార్జున కూడా అవును అంటూ సన్నాయి నొక్కులు నొక్కారు. అంతకు ముందు వారం రాము విషయంలో తనూజకు బాగా నెగిటివ్ అయ్యింది. తన పక్కనే కూర్చోవడానికి వచ్చిన రామును అసహ్యించుకుందని బాగా వైరల్ అయ్యింది. దాన్ని అడ్రస్ చేయకపోతే బాగోదని నాగార్జున అడ్రెస్ చేశారు. కానీ అంత సీరియస్‌గా టాకిల్ చేయలేదు. అప్పుడు తనూజ చేసింది కరెక్టే అన్నట్టు రాముపై ఓ వీడియో ప్లే చేశారు. తనూజ అన్నట్టు రాము అనవసరంగా కావాలనే గొడవలు జరిగేటప్పుడు వస్తున్నాడు అనేలా ఆ వీడియో ఉంది. చూడటానికి నవ్వు తెప్పిస్తున్నా, తనూజను బ్యాకప్ చేయడానికే ఇదంతా చేశారని అర్థమవుతుంది.

**తనూజ కోసం శ్రీజ ఎలిమినేషన్**

ఇప్పటికే ఒకసారి శ్రీజాకు అన్యాయం చేసిన బిగ్‌బాస్ టీం రెండోసారి అదే చేశారు. ఆమె రెండోసారి ఇంట్లోకి వెళ్లిన తర్వాత తనూజను టార్గెట్ చేసింది. ఆమె వేసుకున్న మాస్క్‌ను తీసేసింది. దీంతో బీబీ టీంకు కోపం వచ్చింది. అందుకే ఎలాగైనా శ్రీజను పంపించేయాలని టాస్క్‌లు, ఓటింగ్ పెట్టారు. టాస్క్‌లుపరంగా అదే జరిగింది. ఓటింగ్ పరంగా వారు అనుకున్నట్టుగానే చేసుకున్నారు. దీంతో శ్రీజ ఇంటి నుంచి వెళ్లిపోయింది. కనీసం ఆమె ఏవీ కూడా వేయలేదు. ఎలిమినేషన్ అయిన వారి ఏవీ చాలా ప్రత్యేకంగా ఉంటుంది. అలాంటి అవకాశం కూడా శ్రీజకు ఇవ్వలేదు. కేవలం బాండ్ భరణిని హౌస్‌లోకి తీసుకురావాలని ప్లాన్ చేశారు. అప్పుడే ఫ్యామిలీ డ్రామా ఉంటుందని, ఇప్పుడు వస్తున్న సీరియల్స్ మాదిరిగానే మరో బిగ్‌బాస్‌తో మరో సీరియల్ రన్ చేసేయచ్చని అనుకున్నారు. ఆటతో ఎలాగో సీజన్ లేవడం లేదని కేవలం బాండింగ్స్‌తో కాస్త సెంటిమెంట్ రప్పిస్తే కనీసం ఫ్యామిలీ ఆడియన్స్ చూస్తారని ఆశిస్తున్నారు.

తనూజకు నెగిటివ్ కాకుండా మాధురిని పంపించారు

హౌస్‌లో ఎవరికి ఓట్లు తక్కువ వస్తుంటే వాళ్లు వెళ్లిపోవడం సర్వసాధారణం. దివ్వల మాధురి కూడా అలానే వెళ్లిపోయారు. కానీ ఇక్కడ తనూజ విషయంలో వారంలో ఇమ్మాన్యుయెల్‌కు మాత్రం ఏం చెప్పకుండానే భరణి కోసం వాడుతున్నావా, రాము కోసం వాడుతున్నావా అని ముందే అడిగారు. ఈ వారం అలాంటిదేమీ లేకుండా తనూజను జాగ్రత్తగా కాపాడుకోవడం కోసం అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నారు.

తనూజ విన్నర్‌ను చేసే వరకు ఎలివేషన్స్ ఇస్తున్న బీబీ టీం

ఇలా ప్రతి విషయంలో తనూజను కంటికి రెప్పలా బీబీ టీం కాపాడుతూ వస్తోంది. ఆమె ఓటింగ్ తగ్గకుండా జాగ్రత్తపడుతోంది. కల్యాణ్‌పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నప్పుడు స్టాండ్ తీసుకున్న విషయంలో తప్ప ఎక్కడ కూడా తనూజ మాస్క్ తీసి ఆడలేదు. నిత్యం మాస్క్‌తోనే ఆడుతోంది. హౌస్ అంతా ఆమెకు సపోర్ట్‌గా ఉన్నప్పటికీ తనకు ఎవరూ సపోర్ట్ లేరని, తనది ఇండివిడ్యువల్ గేమ్ అంటూ చెప్పుకొస్తోంది. అవసరమైనప్పుడు రిక్వెస్ట్ చేస్తూ తనకు సపోర్ట్ చేయాలని వారిని వారిపై ఒత్తిడి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తుంది. ఇది న్యూట్రల్ ఆడియన్స్‌కు నచ్చడం లేదు. ఆమె కోసం బీబీ టీంలోనే కొందరు పీఆర్‌లతో మాట్లాడి ప్రత్యేకంగా ఓట్లు వేయిస్తున్నారని ఆరోపణ ఉంది. ఆమెను పాజిటివ్‌గా చేసే, మిగతా వారిని నెగిటివ్‌గా చేసేలా ఎడిటింగ్‌లు చేస్తున్నారు. బయటకు వచ్చిన రమ్య, తనూజ, ఇతర కంటెస్టెంట్స్ అదే చెబుతున్నారు. అందుకే తెలుగు బిగ్‌బాస్ సీజన్ 9 విజేత తనూజ అని, కేవలం ఎపిసోడ్స్ కోసం మిగతా వారితో గేమ్ ఆడిస్తున్నారని అంటున్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం నవంబర్ 7 2025




బికినీలో బీచ్ సైడ్ వెకేషన్ ఎంజాయ్ చేస్తున్న ఈ హీరోయిన్ ఎవరో గుర్తు పట్టారా? దగ్గుబాటి హీరోతో ఒక సినిమా కూడా చేసింది. ఆ అమ్మాయి లేటెస్ట్ బికినీ స్టిల్స్ చూడండి. టాలెంటెడ్ డైరెక్టర్ తేజ చాలా మంది కొత్త వారిని ఇండస్ట్రీకి పరిచయం చేశాడని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. తేజ ఇంట్రడ్యూస్ చేసిన నటీనటులు చాలా వరకు సక్సెస్ ఫుల్‌గా సినీ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు. తేజ ప్రస్తుతం కొత్త అమ్మాయి గీతిక తివారిని అహింస సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం చేశాడు. తేజ డైరెక్షన్‌లో అభిరామ్ దగ్గుబాటి హీరోగా ఈ చిత్రంలో నటించాడు.



మాస్ మహారాజా రవితేజ, కిషోర్ తిరుమల దర్శకత్వంలో హోల్సమ్ ఎంటర్‌టైనర్ #RT76 చేస్తున్నారు. ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్‌ను బిగ్ కాన్వాస్‌పై స్టైలిష్‌గా రూపొందిస్తున్నారు. హీరో రవితేజ, హీరోయిన్ ఆషికా రంగనాథ్ పై మూవీ టీం ఒక పాటను చిత్రీకరిస్తోంది. ఈ పాట కోసం అన్నపూర్ణ స్టూడియోస్ లో ప్రత్యేకమైన సెట్ వేశారు. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీలో రూపొందుతున్న ఈ పాట అదిరిపోయే డ్యాన్స్ నంబర్‌గా ప్రేక్షకులను అలరించనుంది.

ఎలక్ట్రిక్ ఎనర్జీతో ప్రేక్షకులను అలరించే రవితేజ ఈ సినిమాలో న్యూ స్టైలిష్ లుక్‌లో కనిపించనున్నారు. ఇది హ్యూమర్, ఎమోషన్, రవితేజ మాస్ ఎలిమెంట్స్ తో ఫుల్-ఫ్లెడ్జ్ ఫ్యామిలీ డ్రామాగా తెరకెక్కుతోంది. ఎమోషనల్ కథలతో అలరించే దర్శకుడు కిశోర్ తిరుమల ఈ చిత్రాన్ని అన్ని వర్గాల ప్రేక్షకుల ఆకట్టుకునేలా రూపొందిస్తున్నారు. ఈ సినిమాకి సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సెసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీ ప్రసాద్ మూరెళ్ళ. నేషనల్ అవార్డు గ్రహీత శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్. ఏఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం నవంబర్ 7 2025




రకుల్ ప్రీత్ సింగ్ 1990 అక్టోబర్ 10న పంజాబీ కుటుంబంలో జన్మించారు. తెలుగు చలన చిత్ర నటి. హిందీ, తమిళం, కన్నడ భాషలలో సినిమాలు నటించారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో నివసిస్తునారు. ఢిల్లీ యూనివర్సిటీ నుంచి బీఎస్సీ మ్యాథమెటిక్స్ చదువుకున్నారు. తెలుగులో తొలి చిత్రం కెరటం. తెలుగు సినిమాలలో మంచి పేరు సంపాదించుకుంది. వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ సినిమాతో తెలుగులో హిట్ కొట్టింది. తరువాత రఫ్, లౌక్యం, కరెంట్ తీగ, పండగచేస్కో, కిక్ – 2, బ్రూస్ లీ, నాన్నకు ప్రేమతో, సరైనోడు, ధృవ, విన్నర్, రారండోయ్ వేడుక చూద్దాం, జయ జానకీ నాయకా, స్పైడర్ వంటి సూపర్ హిట్ చిత్రాలో నటించింది. తన సినిమాలు అన్ని ప్రముఖ హీరోల సరసన నటించడం తనకి గుర్తింపుతెచ్చిందని చెప్పచ్చు. తక్కువ సమయంలోనే స్టార్ డమ్ సంపాదించుకుంది. నిర్మాతను ప్రేమించి పెళ్లి చేసుకున్న ఈ అమ్మడు. ఇప్పుడు సినిమాలకు దూరంగా ఉంటుంది. తెలుగు ప్రేక్షకులకు ఇష్టమైన హీరోయిన్. తక్కువ సమయంలోనే తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. తెలుగు, తమిళం, హిందీ భాషలలో అనేక హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. ఇప్పుడు మాత్రం సినిమాలకు దూరంగా ఉంటుంది. పాన్ ఇండియా సినీప్రియులకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని పేరు. ఒకప్పుడు తెలుగులో వరుసగా బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకున్న రకుల్.. ఇప్పుడు మాత్రం సినిమాలకు దూరంగా ఉంటుంది. అయితే కెరీర్ ఫాంలో ఉండగానే రకుల్ నిర్మాత జాకీ భగ్నానీతో ప్రేమలో పడింది. కొన్నాళ్లపాటు ప్రేమలో ఉన్న వీరిద్దరు 2024 ఫిబ్రవరి 21న పెళ్లి చేసుకున్నారు. రకుల్ ఇప్పుడు ఎక్కువగా హిందీలో నటిస్తుంది. ఇటీవలే ఆమె దే దే ప్యార్ దే 2 చిత్రంలో నటించింది. ఆయేషా ఖురానా పాత్రలో కనిపించనుంది. ఇందులో అజయ్ దేవగన్, ఆర్. మాధవన్, టబు కీలకపాత్రలు పోషించగా.. నవంబర్ 14న రిలీజ్ కానుంది.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం నవంబర్ 7 2025




'మల్లేశం' చిత్రంతో హీరోయిన్ గా పరిచయమైన అచ్చ తెలుగందం అనన్య నాగళ్ల.. తన అందంతో అభినయంతో యువ హృదయాలను కొల్లగొట్టింది. ఇటీవల కాలంలో సినిమాలలో కంటే సోషల్ మీడియాలో ఎక్కువగా కనిపిస్తోంది. లేటెస్టుగా అనన్య పోస్ట్ చేసిన కొన్ని ఫోటోలు నెట్టింట రచ్చ చేస్తున్నాయి. ఎర్రటి మినీ స్కర్ట్‌లో అమ్మడి అందాలపై నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. నెట్టింట వైరల్ అవుతున్న అనన్య నాగళ్ల కొత్త ఫోటోలను మీరూ చూసేయండి. ఎర్రటి మినీ స్కర్ట్‌లో అనన్య నాగళ్ల అందాలు.. బాబోయ్ అరాచకం అంతే.. పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్‌తో నటించిన వకీల్‌సాబ్ చిత్రంలో ఎంత పద్ధతిగా ఉంటుందో బయట అంతే గ్లామరస్‌గా పాష్‌లుక్‌లో కురాళ్ళ మతులు చెడగొడుతుంది.



మృణాళిని రవి ప్రధానంగా తమిళం, తెలుగు సినిమాల్లో పని చేస్తుంది. ఈ చిన్నది 2019లో విడుదలైన తమిళ చిత్రం సూపర్ డీలక్స్ ద్వారా సినీరంగంలోకి అడుగుపెట్టింది. అంతకుముందు సోషల్ మీడియాలో డబ్‌స్మాష్, టిక్‌టాక్ వీడియోలతో పాపులర్ అయింది. ఈ అమ్మడి సోషల్ మీడియాలో వీడియోలు చూసి దర్శకుడు త్యాగరాజన్ కుమార్ రాజా మృణాళినికి సూపర్ డీలక్స్‌లో అవకాశం ఇచ్చాడు. తెలుగులో ఈ బ్యూటీ వరుణ్ తేజ్ నటించిన గద్దలకొండ గణేష్ (2019) చిత్రంలో బుజ్జమ్మ పాత్రతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ పాత్రకు ఆమె SIIMA అవార్డు ఉత్తమ సహాయ నటి (తెలుగు) నామినేషన్ అందుకుంది. చాంపియన్ (2019, తమిళం), విశాల్ తో కలిసి ఎనిమీ, జాంగో (2021), చియాన్ విక్రమ్ తో కలిసి కోబ్రా (2022), సుధీర్ బాబుతో మామా మశ్చీంద్ర సినిమాల్లో నటించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇప్పుడు వరుస సినిమాలతో దూసుకుపోతుంది. తన నటనతో ప్రేక్షకులను అలరిస్తుంది మృణాళిని. మృణాళిని పాండిచ్చేరిలో జన్మించింది, బెంగళూరులోని ఈస్ట్ పాయింట్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ నుండి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్‌లో బ్యాచిలర్ డిగ్రీ పొందింది. నటనపై ఆసక్తితో IBMలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాన్ని వదిలేసి సినిమాల్లోకి వచ్చింది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ తన ఫొటోలు, వీడియోలతో అభిమానులను అలరిస్తుంది.రెగ్యులర్ గా గ్లామర్ ఫొటోలతో అభిమానులను ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ చిన్నది షేర్ చేసిన ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం నవంబర్ 7 2025




దక్షిణాదిలో వైవిధ్యమైన కథలతో అదరగొడుతూనే.. మరోవైపు అవకాశం వచ్చినప్పుడల్లా బాలీవుడ్‌లో కూడా ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు మన సినీతారలు. ఇప్పుడీ బాటలోనే అడుగులు వేయడానికి ముస్తాబవుతోంది కథానాయిక కృతి శెట్టి. 'ఉప్పెన', 'బంగార్రాజు' లాంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులను అలరించిన ఈ భామ.. ఇప్పుడు బాలీవుడ్‌లో ఓ ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ఈ సినిమా కోసం ప్రముఖ హిందీ నటుడు గోవిందా కుమారుడైన యశ్వర్ధన్ అహుజాతో తెరను పంచుకోనుందట కృతి. ఓ ప్రముఖ నిర్మాణ సంస్థ ఈ చిత్రాన్ని రూపొందించనుందని, దీనికి సాజిద్ ఖాన్ దర్శకత్వం వహించే అవకాశాలు ఉన్నాయని బాలీవుడ్‌లో చర్చ జరుగుతోంది. దక్షిణాదిలో మంచి విజయాన్ని అందుకున్న ఓ సినిమాకి రీమేక్‌గా దీన్ని తీర్చిదిద్దుతున్నట్లు, త్వరలో పూర్తి వివరాల్ని అధికారికంగా ప్రకటించడానికి సన్నాహాలు చేస్తున్నారని కృతి సన్నిహిత వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఈమె 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' చిత్రంతో బిజీగా ఉంది.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం నవంబర్ 7 2025





టాలీవుడ్‌లో అత్యంత పాపులర్ జంటల్లో రష్మిక మందన్న, విజయ్ దేవరకొండ జంట ఒకటి. ఈ జంట ప్రేమ వ్యవహారం గత కొంతకాలంగా హాట్ టాపిక్‌గా మారింది. ఈ సెలబ్రెటీ కపుల్ఎప్పుడూ తమ రిలేషన్‌షిప్‌పై స్పష్టత ఇవ్వకపోయినా, సోషల్ మీడియాలో వీరి క్యూట్ కెమిస్ట్రీ చూసి అభిమానులు “ఇద్దరూ నిజంగానే కపుల్” అని నమ్ముతూనే ఉన్నారు. ఇటీవల దసరా పండుగ వేళ ఈ జంటకు ఎంగేజ్మెంట్ జరిగిందనే వార్తలు మరింత ఊపందుకున్నాయి. సన్నిహిత వర్గాల సమాచారం ప్రకారం.. హైదరాబాద్‌లో ఇరు కుటుంబాల సమక్షంలో, కేవలం కొద్ది మంది అతిథుల మధ్య సింపుల్‌గా నిశ్చితార్థం జరిగిందని అంటున్నారు. అయితే, ఈ వార్తలపై ఇప్పటివరకు విజయ్‌గానీ, రష్మికగానీ అధికారిక ప్రకటన చేయలేదు.

ఇలాంటి రూమర్స్ నడుమ, రష్మిక తాజాగా సీనియర్ నటుడు జగపతిబాబు హోస్ట్‌గా వ్యవహరిస్తోన్న టాక్ షో ‘జయమ్ము నిశ్చయమ్మురా’ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ షోలో నేషనల్ క్రష్ సందడి చేస్తూ తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ సంబంధించిన ఎన్నో ఇంట్రెస్టింగ్ విషయాలను పంచుకున్నారు. మొదట షోలో అడుగుపెట్టిన రష్మిక, తన ఫేవరెట్ స్టైల్‌లో ‘లవ్ సింబల్’ చూపిస్తూ అభిమానులను విష్ చేసింది. ఈ సమయంలో జగపతిబాబు కూడా రష్మిక సిగ్నేచర్ స్టైల్‌ని ఇమిటేట్ చేయడంతో షోలో సరదా వాతావరణం నెలకొంది. ఆ తరువాత జగపతి బాబు తనదైన స్టైల్ లో ఇంటర్వ్యూ చేస్తున్నారు.

“నిన్ను అభిమానులు నేషనల్ క్రష్ అంటారు, కానీ నేను మాత్రం నిన్ను గాలి పిల్ల అని పిలుస్తా..!” అని పిలుస్తా అనడంతో రష్మిక నవ్వుతూ స్పందించారు. అలాగే జగపతి బాబు.. ‘నీలైఫ్‌లోని “విజయ్” చాలా స్పెషల్ కాదా. “నీ జీవితంలో విజయ్ అనే పేరు ప్రత్యేకమైందిగా కనిపిస్తోంది. విజయ్ దేవరకొండ ఫ్రెండ్, విజయ్ సేతుపతి ఫ్యాన్, దళపతి విజయ్ ఆల్ టైమ్ ఫేవరెట్. అందుకే ‘విజయ్’, ‘విజయము’ను సొంతం చేసుకున్నావా?” అని ప్రశ్నించారు. ఈ ప్రశ్న విన్న రష్మిక మొదట షాక్ అయినా వెంటనే చిరునవ్వుతో తప్పించుకున్నారు.

తర్వాత ఆమె చిన్ననాటి ఫోటోను చూపించి జగపతిబాబు టీజ్ చేయగా, రష్మిక చెన్నైలో ఉన్నప్పుడు తీసినదని తెలిపింది. “అప్పుడు కూడా విజయ్ ఉన్నాడా?” అని ప్రశ్నించగానే రష్మిక సిగ్గుతో నవ్వుతూ, “ఏంటి సార్!” అంటూ తన ఎక్స్‌ప్రెషన్స్ తో సమాధానం ఇచ్చింది.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర


అందాల భామలు ఈ మధ్యకాలంలో మరీ రెచ్చిపోతున్నారు. శృతిమించి గ్లామర్ డోస్ దట్టిస్తూ సోషల్ మీడియాలో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ అవుతున్నారు. హీరోయిన్లు ఒకరిని మించి మరొకరు అందాలు ఆరబోస్తుండటంతో ఆన్ లైన్ మాధ్యమాలు వేడెక్కిపోతున్నాయి. ఈ క్రమంలోనే హైదరాబాదీ బ్యూటీ, యంగ్ హీరోయిన్ ఫరియా అబ్దుల్లా రెచ్చిపోయింది. లేలేత అందాలు చూపిస్తూ కుర్రకారుకు క్రాక్ తెప్పించింది. తాజాగా సోషల్ మీడియాలో ఆమె షేర్ చేసిన బికినీ ఫొటోస్ వైరల్ అవుతున్నాయి. తొలి సినిమాతోనే యూత్ మనసు దోచేసింది హైదరాబాదీ అందం ఫరియా. జాతిరత్నాలు మూవీతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చి వచ్చి రావడంతోనే భారీ విజయాన్ని ఖాతాలో వేసుకుంది. దీంతో ఒక్కసారిగా ఆమె పాపులారిటీ పెరిగింది. తన గ్లామర్ తోనే కాకుండా.. కామెడీ టైమింగ్ తో కూడా ఆకట్టుకుంది ఫరియా. తొలుత యూట్యూబర్‌గా అందరికి పరిచయం అయిన ఫరియా.. ఆ తర్వాత జాతిరత్నాలు సినిమాతో మరింత దగ్గరైంది. నవీన్ పొలిశెట్టి, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ కీలక పాత్రల్లో తెరకెక్కిన జాతి రత్నాలు మూవీలో హీరోయిన్ గా నటించి యువ హృదయాల మనసు దోచుకుంది. మొదటి సినిమాతోనే ప్రభాస్ లాంటి అగ్ర స్టార్ హీరో ప్రశంసలు అందుకోవడంతో ఇక ఈ బ్యూటీ తిరుగేలేదని అనుకున్నారంతా. కానీ ఊహించిన దానికి భిన్నంగా ఆమె కెరీర్ సాగిపోతోంది. ఆమె కెరీర్ స్లో అయింది. పక్కా హైదరాబాదీ అమ్మాయి అయిన ఫరియా అబ్దుల్లా (%ఖీ్ుతీఱు ూఎుబశ్రీశ్రీఖష్త్ర%).. హీరోయిన్ గానే కాకుండా ఐటెం బ్యూటీగా కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకుంది. కళ్యాణ్ కృష్ణ కురసాల దర్శకత్వంలో నాగార్జున, నాగ చైతన్య హీరోలుగా నటించిన 'బంగార్రాజు' సినిమాలో ఐటెం సాంగ్ చేసి అందరికీ ఫిదా చేసింది ఈ ముద్దుగుమ్మ. ఈ సాంగ్ సూపర్ రెస్పాన్స్ అందుకుంది.



నేటి దినపత్రిక

# సూర్య చిత్ర

www.suryaa.com

సినిమా ప్రత్యేక అనుబంధం





ప్రియాంక ఖోల్గడే మోడల్

సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం చిత్ర
శుక్రవారం నవంబర్ 7 2025 15



గ్లామర్ ఫోటోషూట్స్ చేయడంలో, గ్లామర్ షో చేయడంలో నభా నటేష్ రూటే సపరేటు. తగ్గేదే లేదన్నట్టు ఎప్పటికప్పుడు కొత్త కొత్త ఫోటోషూట్స్ చేస్తూ ఉంటారు. బాడీకాన్ థై హై స్లిట్ డ్రస్ లో నభా నటేష్ లేటెస్ట్ ఫోటోషూట్ చేశారు. మీరు చూస్తున్నది ఆ ఫోటోయే. సినిమాలతో కంటే గ్లామరస్ ఫోటోషూట్లతో నభా నటేష్ సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నారు. ప్రస్తుతం నభా నటేష్ చేతిలో రెండు పాన్ ఇండియా సినిమాలు ఉన్నాయి. ఒకటి నిఖిల్ 'స్వయంభూ'. మరొకటి 'నాగబంధం'. మరికొన్ని సినిమాలు చర్చల దశలో ఉన్నాయట.

సుధీర్ బాబు హీరోగా నటించిన నన్ను దోచుకుందువటే చిత్రంతో నభా హీరోయిన్‌గా టాలీవుడ్ లోకి అడుగుపెట్టింది. ఈ చిత్రంలో తన సహజమైన నటనతో, అందమైన లుక్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంది. నభా నటేశ్ మొదట మోడలింగ్ రంగంలో కెరీర్ ప్రారంభించి, 2015లో కన్నడ సినిమాతో వెండితెరపై అడుగుపెట్టింది. అనంతరం తెలుగు సినిమాల్లోకి అడుగుపెట్టి, తక్కువ సమయంలోనే మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది. నభా నటేష్ కి హీరోయిన్ గా విజయాలు అంతగా లేవు. అయినప్పటికీ గ్లామర్ తో గుర్తింపు పొందింది. ఇప్పుడు మూడు సినిమాల్లో నటిస్తోంది. ఇక సినిమాల్లో బిజీగా ఉంటున్నా సరే తన ఫ్యాన్స్ కోసం అప్పుడప్పుడు ఘాటుగా పరువాలను ఆరబోస్తూనే ఉంది. తాజాగా మరోసారి రెచ్చిపోయింది ఈ ముద్దుగుమ్మ. ఈ సారి ఘాటుగా సొగసుల గాలం వేసింది. ఏకంగా బ్రా అందాలతో రెచ్చిపోయి కుర్రాళ్లను షేక్ చేసేస్తోంది. ఆమె అందాలు మామూలుగా లేవు అంటూ కామెంట్లు పెడుతున్నారు ఫ్యాన్స్.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్ర
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం నవంబర్ 7 2025


బాలీవుడ్ నటి మన్నారా చోప్రా... ఫ్యాషన్ డిజైనర్‌గా, అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌గా పాపులర్. బొద్దుగా ఉండే ఈ ముద్దుగుమ్మ నిషా కనులతో కవ్వించే ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. హర్యానాకు చెందిన బాలీవుడ్ హీరోయిన్ మన్నారా చొప్రా 1991లో జన్మించింది. 2014లో సినీ రంగంలోకి ప్రవేశించిన మన్నారా చొప్రా ఒకే ఏడాది తెలుగు, హిందీ భాషాల్లో సినిమాలు చేసింది. 2014లో సినీ రంగంలోకి ప్రవేశించిన మన్నారా చొప్రా ఒకే ఏడాది తెలుగు, హిందీ భాషాల్లో సినిమాలు చేసింది. తెలుగులో ప్రేమ గీమా జాన్తా నై%ౌ% హిందీలో జిద్ సినిమాతో పరిచయయిం ముద్దుగుమ్మ బాలీవుడ్ టాప్ హీరోయిన్లు ప్రియాంక చొప్రా, పరిణితీ చొప్రాలకు సోదర వరుస అవుతుంది. వారి ప్రోద్బలంతోనే మన్నారా సినీ రంగంలోకి వచ్చింది. అన్నట్టు మన్నార చొప్రా అసలు పేరు బార్బీ హండా. అయితే సినీ రంగంలోకి వచ్చే సమయంలో సోదరి ప్రియాంక చొప్రా సూచన మేరకు మన్నారా చొప్రాగా పేరు మార్చుకుంది. మన్నారా హిందీతో పోలిస్తే తెలుగులోనే అధికంగా సినిమాలు చేసింది. సునీల్ తో జక్కన్న, సాయి ధరమ్ తేజ్ తో కలిసి తిక్క, రోగ్, సీత తదితర సినిమాలు చేసింది. దక్షిణాదిలో అడపాదడపా సినిమాలు చేస్తున్న మన్నారా%ౌ% బాలీవుడ్ లో నిలదొక్కుకునేందుకు ధాలా ప్రయత్నాలు చేస్తోంది.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం నవంబర్ 7 2025




తెలుగు ప్రేక్షకులకు ఇష్టమైన హీరోయిన్ రకుల్. తక్కువ సమయంలోనే తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ అందాల భామ. తెలుగు, తమిళం, హిందీ భాషలలో అనేక హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. ఇప్పుడు మాత్రం సినిమాలకు దూరంగా ఉంటుంది. హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్. పాన్ ఇండియా సినీప్రియులకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని పేరు. ఈ వయ్యారి భామ తన అందంతో, నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. తక్కువ సమయంలోనే ఈ బ్యూటీ విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ సొంతం చేసుకుంది. రకుల్ ఇప్పుడు ఎక్కువగా హిందీలో నటిస్తుంది. ఇటీవలే ఆమె దే దే ప్యార్ దే 2 చిత్రంలో నటించింది. ఆయేషా ఖురానా పాత్రలో కనిపించనుంది. ఇందులో అజయ్ దేవగన్, ఆర్. మాధవన్, టబు కీలకపాత్రలు పోషించగా.. నవంబర్ 14న రిలీజ్ కానుంది. చాలా కాలంగా తెలుగు సినిమాలకు దూరంగా ఉంటుంది రకుల్. కానీ సోషల్ మీడియాలో మాత్రం చాలా యాక్టివ్ గా ఉంటుంది. నిత్యం ఏదోక పోస్ట్ చేస్తూ సందడి చేస్తుంది. తాజాగా ఈ ముద్దగుమ్మ షేర్ చేసిన ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి.

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర



ఇటీవలే కలియుగం 2064 అనే సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ మూవీతో ప్రేక్షకులను అలరించిన ఇ హీరోయిన్ శ్రద్ధా శ్రీనాథ్. తెలుగులో అనేక చిత్రాల్లో నటించింది. న్యాచురల్ స్టార్ నాని నటించిన జెర్సీ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. మొదటి సినిమాతోనే తల్లి పాత్రలో అద్భుతమైన నటనతో మంచి మార్కులు కొట్టేసింది. అంతకు ముందు 2015లో మలయాళంలో వచ్చిన కోహినూర్ సినిమాతో సినీరంగంలోకి అడుగుపెట్టింది. నటనతో ఈ అమ్మడు మంచి మార్కులు కొట్టేసింది. ఆ తర్వాత ముంగారు మేల్ 2, ఉర్వి, కాట్రు వెళియదై, ఇవన్ తంతిరాన్, విక్రమ్ వేద, రిచి, కృష్ణ అండ్ హిజ్ లీలా, డాకు మహారాజ్ వంటి చిత్రాల్లో నటించింది. తెలుగుతోపాటు తమిళం, మలయాళం భాషలలో పలు చిత్రాల్లో నటించింది. అయితే ఇన్నాళ్లు సినిమాల్లో పద్దతిగా కనిపించిన ఈ అమ్మడు ఇప్పుడు గ్లామర్ డోస్ పెంచేసింది. కొన్ని రోజులుగా సోషల్ మీడియా ఖాతాలో వరుసగా గ్లామర్ ఫోటోస్ షేర్ చేస్తూ నెటిజన్లకు షాకిస్తుంది. కేక పెట్టించే అందాలతో కుర్రకారు మనసులు కొల్లగొట్టేస్తుంది. ప్రస్తుతం ఈ అమ్మడు ఇండస్ట్రీలో సరైన హిట్టు కోసం వెయిట్ చేస్తుంది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తుంది.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం నవంబర్ 7 2025










నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర



తారా సుతారియా